తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
19 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :





○చిన్నారి తల్లిదండ్రులను భయపెట్టిన ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది
○మాల్ లౌక్య శ్రీ ఆసుపత్రిలో దారుణం
○అనుమానం వచ్చి వేరేచోట టెస్ట్ చేస్తే నెగిటివ్ రిపోర్ట్
○నిలదీసిన కుటుంబ సభ్యులు
○ఆసుపత్రి ముందు ఆందోళన










# డెంగ్యూ దొంగ రిపోర్ట్

**నల్లగొండ, సెప్టెంబర్ 18 (జనంసాక్షి)** మాల్ లౌక్య శ్రీ ఆసుపత్రిలో దారుణం వెలుగుచూసింది. చిన్నారికి డెంగ్యూ లేకపోయినా కాసుల కక్కుర్తితో తప్పుడు రిపోర్ట్ ఇచ్చి తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేశారు. అనుమానం వచ్చి కుటుంబ సభ్యులు వేరేచోట టెస్ట్ చేస్తే నెగిటివ్ అని రిపోర్ట్ వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రి ముందు ఆందోళన నిర్వహించారు. స్థానికులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం మాల్ గ్రామంలో లౌక్య శ్రీ ఆస్పత్రిలో రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కుల్కులపల్లి గ్రామానికి చెందిన శ్రీయాన్స్ రెండు సంవత్సరాలు

మిగతా 2లో

## భగీరథ నీళ్లు 'మురుగు'పాలు



## బీబీనగర్ పెప్సికో గ్లోబల్ ఇండియా బృందాల పర్యటన



**భువనగిరి, సెప్టెంబర్ 18(జనం సాక్షి)** బీబీనగర్ మండల కేంద్రం కొండ మడుగు, గూడూరు గ్రామాల లో పెప్సికో గ్లోబల్ ఇండియన్ బృందాలు పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆ సంస్థకు చెందిన సీఈవోలు స్వయంగా వారిబృందంతో

మిగతా 8లో

## రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

**రామన్నపేట, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** రామన్నపేట నియోజకవర్గ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నియోజకవర్గ సాధన సమితి కమిటీ ఆధ్వర్యంలో 500 సంతకాల సేకరణతో కూడినటువంటి మెమోరండంను కలెక్టర్ హనుమంతరావు కు గురువారం అందజేశారు. కలెక్టర్ స్పందించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి, డిలిమిటేషన్ కమిటీకి సిఫారస్ చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షులు పోతరాజు శంకరయ్య, అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల్లు గోపాల్, బొడ్డు శంకరయ్య ,నల్ల నరేందర్ గంగాపురం యాదయ్య ,కూనూరు కృష్ణ, యం.డి ఫజల్, గడ్డం యాదగిరి, నరేందర్, నర్సింహ్మా చారి, యం.డి ఇమామ్, గంగపురం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కార్మికులకు పనిముట్ల పంపిణీ

**2 తట్టలు 2 పారలు, ఒక గడ్డ పార పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం**











**మణుగూరు, సెప్టెంబర్ 18 (జనంసాక్షి)** ప్రతి పనిలో యంత్రాల వాడకం పెరిగి కూలి పనులు తగ్గాయని అలాంటి వారి కోసం ప్రభుత్వం ఉపాధి హామీ పనులతో కూలీలకు భరోసా ఇచ్చిందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు పనిముట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేసే సమయంలో ఈ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. మణుగూరు మండలంలో 71 యూనిట్లు ఉండగా 3503 మంది సభ్యులు పనిచేస్తున్నారన్నారు. సుమారు రూ. 12 లక్షల వ్యయంతో ఒక్కొక్క టీంకు రెండు తట్టలు ఒక గడ్డపార రెండు పారలు పంపిణీ చేయడం జరిగింది. సరైన పనిముట్లు ఉంటేనే పని సక్రమంగా చేయగలుగుతామని అన్నారు. కూలి పనిని బట్టి వేతనం చెల్లించడం జరుగుతుంది. పూర్తి పనిగంటలు పనిచేస్తే రూ. 307 రోజుకు చెల్లించడం జరుగుతుంది. పని ప్రదేశాలలో నీడ కోసం టెంట్, తాగునీరు, ఒక మెడికల్ కిట్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్మికులతో చెరువులో ఒండ్రును తొలగించటం లేదా పునరుద్ధరణ చేయటం, నీటి కాలువలు తవ్వడం, చెట్లు నాటడం రహదారుల అభివృద్ధి తదితర పనులు చేయటం వల్ల గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు.

మిగతా 2లో

# చదువులో రాణించండి.. ఉన్నత శిఖరాలకు చేరుకోండి

**చంద్రుగొండ,సెప్టెంబర్ 18( జనంసాక్షి):** విద్యార్థులు చదువులో రాణించాలని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై ఉప్పల్ రెడ్డి విద్యార్థులు ఉద్దేశించి తగు సూచనలు చేశారు. ప్రతి సంవత్సరం 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు నేరెళ్ల కుంట హనుమంతరావు, లక్ష్మీనరసమ్మ ల జనాపకార్థం ఆయన కుమారుడు నేరెళ్లకుంట సత్యనారాయణ రావు విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతిని అందిస్తున్నారు. దానిలో భాగంగా 2024 25 సంవత్సరంలో చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని శ్రావ్య మండలంలో మొదటి స్థానాన్ని సాధించింది. అదేవిధంగా తృతీయ స్థానం సాధించిన తహసీన్ లకు నగదు బహుమతి రు 1116 రూపాయలు ఒక్కొక్కరికి అందజేశారు. ఈ సందర్భంగా నేరెళ్లకుంట సత్యనారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రాణిస్తే ఉండతి శిఖరాలకు చేరుకోవటానికి అనేక రకాలుగా అటు ప్రభుత్వం తో పాటు పలువురు ప్రోత్సాహక నగదు బహుమతులు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంఏ వాజీదు, మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికులకు పనిముట్ల పంపిణీ

మన మన ప్రాంతంలోనే ప్రతిరోజు పనిచేసుకుంటూ ఉండే అవకాశం ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించందన్నారు. పనులు లేక ఇతర ప్రదేశాలకు వలసలు వెళ్లే బాధ నుంచి విముక్తి కలిగిందన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలోఉన్న మహిళలు యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అద్దంకి నరేష్ ఎంపీడీవో టి శ్రీనివాసరావు ఎంపీవో వెంకటేశ్వరరావు ఏపీఓ ఉదయశ్రీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య కూచిపూడి బాబు, పంచాయతీ కార్యదర్శులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

**మిర్యాలగూడ సెప్టెంబర్ 18 (జనంసాక్షి)** విద్యార్థులు మంచి మనుషులుగా, మంచి పౌరులుగా మారడానికి తోడ్పడే వ్యక్తి ఉత్తమ ఉపాధ్యాయుడు. విద్యార్థులలో విజ్ఞానాన్ని పెంపొందించడం, వారిలో నైపుణ్యాలు, సద్గుణాలను నింపడం, వారిలో అభ్యాసన పట్ల జీవితకాల ప్రేమను పెంచడం మంచి ఉపాధ్యాయుడి లక్షణాలు. సహనం, తాదాత్మ్యం, ఆకర్షణీయమైన బోధనా పద్ధతులు, విద్యార్థుల అభిప్రాయాలను గౌరవించడం, వాస్తవ-ప్రపంచంలో జ్ఞానాన్ని అనువర్తింపజేయడంలో సహాయపడటం వంటివి లక్షణాలను ఉత్తమ ఉపాధ్యాయుడు కలిగి ఉంటాడు. మండల పరిధిలోని బోత్తలపాలెం గ్రామానికి చెందిన భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడు పోలేపల్లి విజయకృష్ణ చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా సేవలను కొనసాగిస్తున్నాడు. అతడు విద్యార్థులకు తను నైపుణ్యాలను ప్రదర్శించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి ఎంతో కృషి చేయడం జరుగుతుంది. అలాంటి ఉపాధ్యాయుని సేవలను గుర్తించినటువంటి రాష్ట్ర ప్రభుత్వం తమ ఉపాధ్యాయుడిగా ఎందుకు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం నాడు తోటి ఉపాధ్యాయులు కలిసి ఉత్తమ



ఉపాధ్యాయుని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సన్మానంతో మరింత బాధ్యత పెరిగిందని తెలియజేశారు..

# ఎస్టియు మండల నూతన కమిటీ ఎన్నిక

**మునగాల, సెప్టెంబర్ 18( జనంసాక్షి):** ఎస్టియు మండల శాఖ నూతన కమిటీని గురువారం ఎన్నుకోవడం జరిగింది. ఎస్టియు మండల అధ్యక్షుడిగా సత్తూరి బిక్షం, ప్రధాన





కార్యదర్శిగా గార్లపాటి సుదర్శన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, పెండింగ్ డిఎలు, పి.ఆర్.సి వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఓరుగంటి నాగేశ్వరావు, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు ఎర్ర అంజన్ రెడ్డి, జిల్లా నాయకులు కంచుగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ దొంగ రిపోర్ట్

బాలునికి గురువారం జ్వరంతో బాధపడుతుంటే తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకువచ్చారు. డాక్టర్ పరీక్షించి కొన్ని రకాల టెస్టులు రాశారు. టెస్ట్ రిపోర్ట్ లో ఆ చిన్నారికి డెంగ్యూ పాజిటివ్ అని రిపోర్ట్ వచ్చింది. ఆసుపత్రిలో అడ్మిట్ కావాలని డాక్టర్ సూచించారు. కానీ చిన్నారి ఆక్టివ్ గా ఉండడంతో తల్లిదండ్రులు అనుమానం వచ్చి మరో ల్యాబ్ లో పరీక్షించగా నెగిటివ్ అని రిపోర్టు వచ్చింది. దీంతో ఆగ్రహించిన శ్రీయాన్స్ కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు ఆందోళన నిర్వహించారు. అమాయక ప్రజలను ఇలా ఎన్ని రోజులు మోసం చేస్తారని ప్రశ్నించారు. గౌరవమైన వైద్య వృత్తిలో కొనసాగుతూ, నోటికి వచ్చిన అబద్దాలు ఆడుతూ, తెలిసిన తప్పుడు రిపోర్ట్ లు ఇచ్చి, పేదల ఉసురు సొమ్ము చేసుకుంటున్నారని దుమ్మెత్తి పోసారు. ఒకేరోజు గంటల వ్యవధిలోనే ఎటువంటి ట్రీట్మెంట్ తీసుకోకుండా డెంగ్యూ




జ్వరం ఎలా తగ్గుతుందని, అమాయక ప్రజలను ఆసుపత్రిలో అడ్మిట్ కావాలని, లక్షల్లో డబ్బులు దండుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కన్నవారి పేగు బంధాన్ని అడ్డుపెట్టుకొని, వైద్యం అనే ముసుగు వేసుకొని డాక్టర్లు చేస్తున్న మోసం అంతాఇంతా కాదని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సంఘటనపై పూర్తి విచారణ జరిపి ఆసుపత్రి వర్గాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డిఓ శ్రీదేవి

**మునుగోడు సెప్టెంబర్ 18(జనం సాక్షి):** మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కేంద్రాన్ని పరిశీలించిన చండూరు ఆర్డీవో శ్రీదేవి.రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తున్నారా లేదా యూరియా నిల్వ పంపిణీ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల ఇంచార్జి తహసిల్దార్ నేలపట్ల నరేష్, వ్యవసాయ శాఖ అధికారినీ పద్మజ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ వంశీ,పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సేన జాతీయ కార్యదర్శిగా డాక్టర్ నరాల రుక్కారావు

## నియామక పత్రం అందజేసిన రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య

**మునగాల, సెప్టెంబర్ 18( జనంసాక్షి):** బీసీ సేన జాతీయ కార్యదర్శిగా బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన డాక్టర్ నరాల రుక్కరావును నియమిస్తూ గురువారం హైదరాబాదులోని బీసీ సంఘం ఆఫీసులో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా ఎన్నికైన అనంతరం రుక్కారావు మాట్లాడుతూ, గ్రామ గ్రామాన కమిటీలు వేస్తూ బీసీ సంఘ బలోపేతానికి కృషి చేస్తానని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన బిసి యువ నేత డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రభుత్వం మేదర కులస్తులకు అండగా ఉండాలి

## యాదాద్రి భువనగిరి జిల్లా మహేంద్ర (మేదరి) సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆబోతుల కిరణ్

**భువనగిరి, సెప్టెంబర్ 18 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా మహేంద్ర ( మేదరి ) సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి



బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆబోతుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వము మేదరులకు వెదురు బొంగుల కొనుగోలుపై సబ్సిడీ ఇచ్చి వారి యొక్క క్లోరోత్తిని నిర్వహించుకుంటూ ఆర్థికంగా బలోపేతం కావడానికి పూర్తిగా సహకరించిందని ఇప్పుడున్న ప్రభుత్వం కూడా అదేవిధంగా మేదర కులస్తులకు అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరినారు.మరియు వినియోగదారులు కూడా ప్లాస్టిక్కు బహిష్కరించి వెదురుతో చేసిన వస్తువులను ఉపయోగించాలని తద్వారా పర్యావరణాన్ని కూడా కాపాడిన వారు అవుతారని కోరడం జరిగింది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మహేంద్ర సంఘం పెద్దలను సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వాసం శ్రీనివాస్, ఏ లుముల భాస్కర్, తుమ్మల బుచ్చి రాములు, వాసం శంకర్, వాసం వెంకటేష్, కనికరం బిక్షపతి, వాసం రాజు, వాసం రమేష్, కల్లూరి రాజు, వాసం సాయిరాం, వాసం ధనలక్ష్మి, వాసం లక్ష్మి, వాసం రేణుక, ఎలుముల నాగలక్ష్మి, కనికర మహేందర్, మరియు కులస్తులు పాల్గొన్నారు.

# భగీరథ నీళ్లు 'మురుగు'పాలు

## డ్రైనేజ్ మురికి నీటిలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ మెయిన్ వాల్

- నిత్యం వాల్లోకి డ్రైనేజ్ వాటర్
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- అధికారులు ఫోటోలకే పరిమితం అసలు సమస్యలు గాలికే
- గ్రామస్తుల ఆరోపణలు





**పెనుబల్లి, సెప్టెంబర్ 18( జనంసాక్షి) :** మిషన్ భగీరథ పథకం ద్వారా మంచి నీటి వాటర్ ట్యాంక్ కు నీళ్లు ఎక్కించే పైపు మెయిన్ వాలు నిత్యం లీకు అవుతుందని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు, ఆ పైపు వాలు మురికి నీరుతో ఉండే డ్రైనేజీ మురికి గుంటలో 365 రోజులు మునిగే ఉంటుంది, పెనుబల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వేలాది మంది ప్రజలకు నిత్యం మిషన్ భగీరథ నీళ్లు ఈ వాటర్ ట్యాంక్ ద్వారానే సరఫరా అవుతుంది, తాగు నీటితో మురికి నీరు కలసి ట్యాంక్ లోకి నీరు వెళు_న్నాయని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగానే గ్రామంలో కొంతమందికి శరీరం పైన దురదలు వస్తున్నాయని చెబుతున్నారు, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఈ వాలు గురించి పట్టించుకోవడంలేదని ఆరోపణలో వస్తున్నాయి, భగీరథ నీళ్ల వాటర్ ట్యాంక్ లో ఎక్కించే ముందు మురికి కూపం లో మునిగిపోయిన పైపులైన్ వాలును తిప్పే సిబ్బందికి వాంతులే గతి, వాలు చుట్టూ ఉన్న మురికి నీరు, చెత్తాచెదారం చూసేవారికి అసహ్యంగా కనిపిస్తున్నా.. వాలు పరిస్థితి ని సంబంధిత అధికారులు, ఎందుకు పట్టించు కోవడం లేదని గ్రామస్తులు అంటున్నారు , అప్పుడప్పుడు ఊరికే వాటర్ ట్యాంక్ దగ్గరికి వచ్చి ఫోటోలు దిగి మా డ్యూటీ అయిపోయిందని అధికారులు వెళ్లిపోవడమే తప్ప వారు చేసేది ఏమీ లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు, వందలా దిమంది వాడుకునే మిషన్ భగీరథ నీరు కలుషితమై ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిలితే బాధ్యులు ఎవరని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు, ఇప్పట కైనా సంబంధిత అధికారులు బాధ్యతా రాహిత్యాన్ని వదిలిపెట్టి మిషన్ భగీరథ మెయిన్ పైప్ వాలును, డ్రైనేజీ మురికి నీటిలో నుంచి మార్చాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలను తప్పనిసరిగా ఉంచాలని సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు.గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పోలగాని బాలు గౌడ్, ఐఎన్ టియుసి పట్టణ అధ్యక్షులు రెబల్ శ్రీనుతో కలిసి పాల్గొని మాట్లాడారు.ఎమ్మెల్యేల కోసం ప్రభుత్వం కట్టించిన క్యాంపు కార్యాలయాలు ప్రైవేట్ ఆస్తి కాదన్నారు.క్యాంపు కార్యాలయంలో ప్రోటోకాల్ పాటిస్తూ సీఎం, జిల్లా మంత్రి చిత్రపటాలను తప్పనిసరిగా ఉంచాలన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలు క్యాంప్ కార్యాలయంలో లేవని తమకు ప్రజల నుండి ఫిర్యాదు వచ్చిన సందర్భంగా తాము బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లి సీఎం,మంత్రి చిత్రపటాలు ఉంచడం జరిగిందని, తొలగిస్తే మరలా ఏర్పాటు చేస్తామని తెలిపారు.కలెక్టరేట్ లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలలో ఏర్పాటు చేసే ఫ్లెక్సీలలో సీఎం,మంత్రి ఫోటోలతో పాటు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఫోటో కూడా ఉంచడం జరుగుతుందని,ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అయినప్పటికీ తమ ప్రభుత్వం ప్రోటోకాల్ పాటిస్తుందన్నారు.కొందరు బీఆర్ఎస్ నాయకులు క్యాంపు కార్యాలయాన్ని ప్రైవేట్ ఆస్తిగా పేర్కొనడాన్ని తప్పు పట్టారు.ఎమ్మెల్యేగా ఎవరు గెలిస్తే వారికి ఆ భవనం కేటాయించడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి వెళ్లిన తమ నాయకులు ఫోటోలు పెట్టి బయటికి వెళ్ళారని చెప్పారు.కావాలనే కొందరు బీఆర్ఎస్ నాయకులు తమపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.ఏ నాయకుడు ఎలాంటి వారో ప్రజలకు తెలుసన్నారు.ఈ సమావేశంలో నాయకులు రుద్రంగి రవి, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, గడ్డం వెంకన్న, సిరివెళ్ల శభరి, గండూరి రమేష్, కోల నాగరాజు, బొజ్జ సంజయ్, సిద్దిక్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంద్రియాల యుపిఎస్ , జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 18 (జనం సాక్షి):భూదాన్ పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామంలో యుపిఎస్, జడ్పిహెచ్ఎస్ పాఠశాల లో గురువారం ఎస్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, స్టేషనరీ, 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఎం.ఏ. బేగ్, కోటక్ బ్యాంక్ మేనేజర్ శ్రీను, యుపిఎస్ హెడ్‌మాస్టర్ బిక్షం రెడ్డి, హై స్కూల్ హెడ్‌మాస్టర్ గురునాథం, ఫౌండేషన్ కోఆర్డినేటర్లు మురళి, లవ కుమార్, ఉపాధ్యాయులు రవి, జగదీష్, శివ, వందన తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు ఉచితంగా ఫౌండేషన్ సీడ్ పంపిణీ



**మునగాల సెప్టెంబర్ 18(జనంసాక్షి):** గత జూలై నెలలో రైతులకి వడ్లు, పెసర్లు పంపిణీ చేయడం జరిగిందని, వాటిని పరిశీలించి రైతులకు ఉచితంగా ఫౌండేషన్ సీడ్ పంపిణీ చేశారు. గురువారం తాడ్వాయి, మునగాల, గణపవరం, బ రాఖత్ గూడెం గ్రామాలలోని రైతుల పొలాలను ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్త డా ఏ. రామకృష్ణ బాబు పరిశీలించి, రైతులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. వరి రకం కెఎన్ఎం1638, పెసర డబ్ల్యూజిజి 385 రకాలను మునగాల మండలంలో 33 మంది రైతులకు ఉచితంగా ఫౌండేషన్ సీడ్ పంపిణీ చేయడం జరిగిందని, ఈ కొత్త రకాల ఎదుగుదల, పిలకశాతం, పురుగులు, తెగుళ్ళకు తట్టుకునే లక్షణాలను శాస్త్రవేత్త డా. రామకృష్ణ బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు నాగు, భవాని, రమ్య, రైతులు పాల్గొన్నారు.



## నరసింహపురంలో జన సురక్ష కార్యక్రమం

**మునగాల, సెప్టెంబర్ 18(జనంసాక్షి):** బ్యాంక్ ఖాతా కలిగిన ప్రతి ఒక్క వ్యక్తి తప్పనిసరిగా కేవైసీ అప్డేట్ చేసుకోవాలని, సామాజిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, పొదుపు, పెట్టుబడులు, సేవింగ్ గురించి, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ నాగప్రసాద్ అన్నారు. జన సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఆకుపాముల మేనేజర్ మధుసూదన్, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీఎఫ్ఎల్ నడిగూడెం కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ, ఉదయ్, కోటేశ్వరరావు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తులు అందజేయడం అభినందనీయం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో యానాల సత్తిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు యానాల వెంకట రెడ్డి సహకారంతో నూతనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పన్నెండు వేల రూపాయల విలువ గల క్రీడా దుస్తులను మండల విద్యాధికారి బానోతు రాములు నాయక్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు.జీవితంలో అన్నింటికంటే ముఖ్యమైన ఆరోగ్యం క్రీడల వల్లనే సాధ్యమని తెలిపారు.క్రీడల వలన విద్యార్థులలో చురుకుదనం, జిజ్ఞాస, జ్ఞాపకశక్తి, మానసిక ప్రశాంతత కలుగుతుందని, చదువులలో కూడా రాణించగలరని తెలిపారు.వివిధ రంగాలలో విశేష సేవలందిస్తున్న అక్షర ఫౌండేషన్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, నాగిరెడ్డి ఉమేష్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు చెరుకు నాగేందర్, చూడి ఉపేందర్ రెడ్డి, జంపాల శిరిష, సీఆర్పీ వీరస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## కారేపల్లి హెడ్ కానిస్టేబుల్ మృతి

నివాళ్లు అర్పించిన ఎస్సై

**కారేపల్లి, సెప్టెంబర్18(జనంసాక్షి) :** కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ ఇస్లావత్ శివ(59) గురువారం బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందాడు. ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ గురైన శివ ను హైదరాబాద్ హస్పిటల్‌కు తరలించి చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృత దేహాన్ని కారేపల్లి ఎస్సై బైరు గోపి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు సందర్శించి నివాళ్లు అర్పించారు.

## కుందూరు భరత్ రెడ్డి గారికి శ్రద్ధాంజలి ఘటించిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి

నల్లగొండ జిల్లా:సెప్టెంబర్ 18 (జనంసాక్షి) : అనుముల గ్రామ వాస్తవ్యులు కుందూరు భరత్ రెడ్డి గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈరోజు వారి నివాసంలో వారి పార్థీవ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించిన.....లిబి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి గారు. బిలిమరియు లి%మీూజ% శంకర్ నాయక్ గారు భరత్ రెడ్డి గారి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. % గారితోపాటు..కుందూరు వెంకట్ రెడ్డి, సాగర్ రెడ్డి, గౌని రాజా రమేష్ యాదవ్, చింతల చంద్రారెడ్డి, ఆంజనేయులు, సైదులు ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టిపిషియల్ ఇంటిలిజన్సీ సాంకేతికత తో విద్యభోధన

### గిరిజన శాఖ ఉపాధ్యాయులకు ఏఐ పై శిక్షణా

**కారేపల్లి, సెప్టెంబర్18(జనంసాక్షి) :** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పరిజ్ఞానంతో విద్యాబోధన చేస్తున్నట్లు డీడీటీడబ్ల్యూ ఎన్.విజయలక్ష్మి, ఏసీఎంవో ఎల్.రాములు అన్నారు. ఏఐ తో విద్యభోధనలో గిరిజన



సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీడీటీడబ్ల్యూ, ఏసీఎంవో లు మాట్లాడుతూ విద్య బోధనలో గిరిజన సంక్షేమ శాఖ నూతన ఒరవడిని తీసుకువస్తుందన్నారు. సులువైన బోధనకు ఏఐ వినియోగం, అవశ్యకతనువారు వివరించారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు ఏఐ పై నైపుణ్యత సాధించి తరగతి గదిలో అమలు పరచాలని కోరారు. ఖమ్మం జిల్లాలో ఏఐపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం పూర్తి అయిందన్నారు. ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్లు జే. గోపి, ఎస్.రమేష్, బి.బాల లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు బీ. ధర్మా, జీ. నాగరాజు, టీ. వెంకటరమణ, ఉపాధ్యాయులుఎం. బావు సింగ్, బీ. రాందాస్, భానుచందర్, రవి, సోమ్లా, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పింఛన్లు మంజూరు చేయాలి

### ఎంపీడీవోకు డీవైఎఫ్ఐ వినతిపత్రం

**కారేపల్లి, సెప్టెంబర్18(జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా అర్హులైన వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయాలని, పింఛన్ పైకం పెంచాలని కారేపల్లి మండల డీవైఎఫ్ఐ కమిటీ డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో మల్లెల



రవీంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదెర్ల వినయ్‌కుమార్ మాట్లాడుతూ అర్హులైన వారు ఎందరో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. పింఛన్లు పైకం రెట్టింపు చేస్తామన్న ప్రభుత్వం దాని ఊసే ఎత్తటం లేదన్నారు. అశక్తులైన పేదలకు అసరా గా పింఛన్లు ఉంటాయని వాటిని మంజూరు చేయాలన్నారు. యువత, పేదల సమస్యలపై డీవైఎఫ్ఐ పోరాటాలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు అదెర్ల నాగార్జున, అదెర్ల నాగరాజు, గజ్జల సంపత్, మిట్ట గనుకుల సాంబ, చినుముల కమలాకర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## నాగమణి చేసిన ఆరోపణలు అవాస్తవం

### రిజిస్ట్రేషన్ విషయంలో గ్రామ కార్యదర్శి కి సంబంధం లేదు

**ఎంపీవోకు వినతి**



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 18 (జనం సాక్షి )** మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో ఉన్న నా ఇంటి స్థలం గ్రామపంచాయతీ రికార్డులలో నమోదైన విషయంలో నాగమణి చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఉట్కూరి అరుణ అన్నారు. గురువారం విచారణ అధికారికి వాగ్మూల పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా ఇంటి స్థలం వివాదం గత మూడు సంవత్సరాలుగా నడుస్తున్నదని ఈ విషయం కోర్టులో కేసు నడుస్తుందని తెలిపారు. గ్రామపంచాయతీ రికార్డులు పేరు నమోదు చేసిన విషయంలో గ్రామపంచాయతీ అధికారి గాయత్రి ప్రమేయం ఉందని నాగమణి ఆరోపణ చేయడం సరైనది కాదని చెప్పారు. ఈ విషయంలో గ్రామ కార్యదర్శి గాయత్రికి ఎలాంటి సంబంధం లేదన్నారు. కార్యదర్శి గాయత్రి మా గ్రామానికి రావడానికి ముందే రికార్డులో పేరు నమోదు అయిందని స్పష్టం చేశారు. ఈ విషయంపై అధికారులు విచారించి వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు.

## రెడ్డి సేవా సమితి నూతన కమిటీ ఎన్నిక

**మునగాల, సెప్టెంబర్ 18(జనంసాక్షి):** మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామ రెడ్డి సేవా సమితిని గురువారం ఎన్నుకున్నారు. రెడ్డి సేవా సమితి గ్రామ అధ్యక్షుడిగా జెట్టి వీరారెడ్డి, కార్యదర్శి అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు . 100 మంది రెడ్డి సోదరులు హాజరై సంఘ అభివృద్ధికి సహాకరిస్తామని తెలియజేసారు. కార్యవర్గ సభ్యులుగా బి. శ్రీనివాసరెడ్డి, రణబోతు వీరారెడ్డి, యాదగిరిరెడ్డి, సతోష్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రంగారెడ్డి, నారాయణరెడ్డి, రామనర్సిరెడ్డి, మోహన్ రెడ్డి, పుల్లారెడ్డి, వీరారెడ్డి సభ్యులుగా ఎనికైనారు. అనంతరం బి. ప్రతాపరెడ్డి వందన సమర్పణ చేశారు.



## పాతజీవో ప్రకారం అశ్రమ వర్కర్లకు వేతనాలు ఇవ్వాలి

### 7వ రోజుకు ఆశ్రమ పాఠశాల వర్కర్ల సమ్మె



**కారేపల్లి, సెప్టెంబర్18 (జనంసాక్షి) :** గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పని చేస్తున్న డైలీ వేజ్, పార్ట్ టైం వర్కర్లకు వేతనాలు పాత జీవో ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశ్రమ పాఠశాలల ఎదుట వర్కర్లు జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె గురువారం కు 7వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి ఆశ్రమ పాఠశాలల వర్కర్స్ యూనియన్(సీఐటీయు) జిల్లా నాయకులు బమ్మల అనంతరాములు మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్ల వేతనాల చెల్లింపుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 జూన్ 15వ తేదీన ఆర్థిక శాఖ విడుదల చేసిన జీఓ 64 ను ప్రస్తుతం అమలు చేయాలని చూడటం విచారకరమన్నారు. జీవో 64తో వేతనాలు చెల్లిస్తే వర్కర్లకు సగం వేతనాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా జీఓ నెంబర్ 64ను అమలకు పూనుకోని వేతనాలు తగ్గించే ప్రయత్నం చేయటం విచాకరమన్నారు. హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ వంటి కనీస సౌకర్యాలు లేవన్నారు. అందోళన చేసిన ప్రతి సారి హామీ ఇవ్వటం అమలుకు నోచుకోక పోవటం జరుగుతుందన్నారు. సమ్మె 7వ రోజుకు చేరుకున్న ప్రభుత్వం చొరవ తీసుకోక పోవటం కార్మికుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపుకు నిదర్శనంగా కనిపిస్తుందన్నారు. సమస్యలు సాధించే వరకు సమ్మెను విరమించేది లేదన్నారు. ఈ సమ్మెలో యూనియన్ నాయకులు నందియా, మాతఅ, సారంగి, పద్మ, సరస్వతి, కళావతి, లక్ష్మి, గురువమ్మ, శ్రీను, రాధమ్మ, బుజ్జయ్య, స్వరూప, నాగయ్య, బాబుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌ఎస్ జాతీయ సమైక్యత శిబిరానికి శ్రీవల్లి ఎంపిక

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఈనెల 18 నుండి 24వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలోని తంజావూర్ లో నిర్వహించే ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరానికి తమ కళాశాల స్టూడెంట్ శ్రీవల్లి ఎంపికైనట్లు జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వెంకటేశులు తెలిపారు. ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీవల్లిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొనేందుకు నిర్వహించిన ఎంపికలలో తమ కళాశాలలో బీఎస్సీ( బీజడ్ సిఎస్) ద్వితీయ సంవత్సరం చదువుతున్న శ్రీవల్లి అర్హత సాధించినట్లు తెలిపారు. అభినందించిన వారిలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మధుసూదన్, సృజన, అధ్యాపకులు, సిబ్బంది తదితరులున్నారు.



# మా పాపను ఆదుకోరూ..



- గిరిజన బిడ్డ సాక్షిత శ్రీ గుండె ఆపరేషన్‌కు దాతలు సహకరించి ఆదుకోండి
- సేవా భావం తో సగటు మనిషి దుఃఖాన్ని అర్థం చేసుకునే యువకుడు జాలే శీను యాదవ్
- నేనున్నానని భరోసా ఇచ్చి చిన్నారి గుండె ఆపరేషన్ కు హైదరాబాద్ రాజధానికి తరలించినారు
- బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జాలే శీను యాదవ్



కామేపల్లి,సెప్టెంబర్18 (జనంసాక్షి): కామేపల్లి మండల పరిధిలోనిమద్దులపల్లి గ్రామా పంచాయితీకి చెందిన.గిరిజన బిడ్డ ఇర్ప సాక్షిత శ్రీ గుండెకు రంధ్రం ఉన్నదని తనకు తెలిసిన వెంటనే నేనున్నానంటూ చిన్నారి సాక్షిత శ్రీ ఆరోగ్యం బాగోలేదని మద్దులపల్లి లో కొంతమంది నా దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే ఇటువంటి సమస్యకు పరిష్కార మార్గం చూపుతానని కొంతమంది మేధావులతో చరవాణిలో మాట్లాడి హైదరాబాద్ రాజధాని నిమ్స్ నందు చికిత్స ఉన్నది మీ పాపతో మీరు హైదరాబాద్ బయలుదేరండి నేను దగ్గరుండి మీ పాప ఆరోగ్య పరిస్థితి చూసుకుంటాను అని భరోసాని ఇవ్వడం జరిగింది బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ చిన్నారులకు హార్ట్ ప్రాబ్లమ్స్ ఉంటే తల్లిదండ్రులు పడే బాధ ఇంత అంత కాదు ఉహకందనిది వారి బాధలను తీర్చి చిన్నారులకు కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు హైదరాబాదు నిమ్స్ ఆసుపత్రి బ్రిటన్ వైద్య బృందంతో హార్ట్ ఆపరేషన్ చేయుటకు ముందుకు వచ్చింది పంజాగుట్ట లోనే నిమ్స్ చిన్నారులకు బ్రిటన్ వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత గుండె ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు పుట్టక తోనే గుండె సమస్యతో బాధపడుతున్న చిన్నారులను అక్కున చేర్చుకొని పునర్జన్మ ప్రసాదిసో%శీ%ది నిమ్స్ హాస్పటల్ ప్రస్తుతం హార్ట్ సర్జరీలు ఎంతో ఖర్చుతో కూడుకున్న విషయం అందరికీ తెలిసిందే లక్షలు వేచించి ప్రైవేట్ హాస్పటల్ చుట్టూ తిరిగే ఆర్థిక స్తోమత లేక చాలామందికి ఉండదు మద్దులపల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన ఆదివాసి కోయ గిరిజన బిడ్డ ఇర్ఫా సాక్షిత శ్రీ తండ్రి రాంబాబు ఫోన్ పే నెంబర్ 9381806417 దాతలు స్వచ్ఛంద సంస్థలు అధికారులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు వారి ఖర్చు నిమిత్తం మానవ దృక్పథంతో ముందుకొచ్చి సహకరించి ఈ గిరిజన బిడ్డ ఇర్పా సాక్షిత శ్రీ కి పెద్దలు ఎవరైనా మీకు తోచినంత ఎంతో కొంత సహాయం చేస్తే ఆ పాపకు సర్జరీకి మెడిసిన్ మందులకు చార్జీలకు మనం ఆదుకున్న వాళ్ళము అవుతాము సామాజిక సేవకుడు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు జలే శీను యాదవ్ ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు.




## ప్రజాసమస్యల పరిష్కారానికిచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

### సిపిఎం పార్టీ డిమాండ్

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండల ఇన్చార్జి ఎంబి నర్సారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గతంలో ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని, అదే విధంగా సిపిఎం పార్టీ ప్రజా సమస్యలు పై గ్రామ గ్రామాన సర్వే చేస్తూ డ్రైనేజీ రోడ్లు, మంచినీళ్లు, ఇతర సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు నిర్వహిస్తున్నందుకు, ప్రభుత్వం వెంటనే గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సారపాక బస్టాండ్ లో ప్రయాణికులకు మరుగుదొడ్లు లేక మహిళలు చాలా ఇబ్బందులకి గురవుతున్నారని, వెంటనే మరుగు దొడ్లు కట్టించాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీ రోడ్లు ఇంకా మండలంలో చేయవలసినవి చాలా ఉన్నాయని, నకిరిపేట గ్రామం నుండి గోపాలపురం వెళ్లే రోడ్డు చాలా దారుణంగా ఉందని, వాహనాలు వెళ్లే పరిస్థితి లేదని, ఆ రోడ్డు గత ప్రభుత్వం శంకుస్థాపన చేశారని, ఇంత వరకు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పాపినేని సరోజన, అబిదా, కనకం వెంకటేశ్వర్లు, భయ్యా రాము, గుంటక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## వెదురు వాడకం ఆరోగ్యానికి మంచిది

### ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 18 (జనంసాక్షి)**

ప్లాస్టిక్ వస్తువులను నిషేధించి వెదురు వస్తువులతో తయారుచేసిన వస్తువులను వాడుకోవడం వలన పర్యావరణం బాగుండడమే కాకుండా మానవాళి ఆరోగ్యం కూడా బాగుంటుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయకులు అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ నగర్ లో మిర్యాలగూడ మెదరు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వెదురు వస్తువుల ఎక్సిబిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేదరి కుల వృత్తి అనేది ఒక సామజిక బాధ్యత లాంటిదని అన్నారు. వెదురు వస్తువులు తయారు చేస్తూ పర్యావరణ రక్షణకు తోడ్పడుతుందని అని అన్నారు. మనం కూడా పర్యావరణ రక్షణ కోసం ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా వెదురు వస్తులను వాడుతూ మేధరి సోదరులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





## బతుకమ్మ పాటల పుస్తక ఆవిష్కరణ

### శ్రీవాసవి సేవాసమితి ఆధ్వర్యంలో బతుకమ్మ పాటల పుస్తకం ముద్రణ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయా లను ప్రతిబింబించే అతి పెద్దపండుగ బతుకమ్మ పండుగ అని శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ పై శ్రీ వాసవి సేవాసమితి జిల్లా గౌరవ అధ్యక్షులు ఈగ దయాకర్ గుప్తా,సభ్యులతో కలిసి బతుకమ్మ పాటల పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ గత 9 ఏళ్ల క్రితం వనపర్తికి చెందిన పూరి సురేష్ శెట్టి స్థాపించిన శ్రీవాసవి సేవాసమితి అనే స్వచ్ఛంద సంస్థ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసి మొట్టమొదటి కార్యక్రమంగా ఆధ్యాత్మిక సేవా కార్యక్రమం తీసుకొని భక్తుల సహకారంతో 1000 పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ముమ్ముందు ఎన్నో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.సమాజ సేవలో పాల్గొనే ఆసక్తి గల ఉత్సాహవంతులు సభ్యులుగా చేరవచ్చని తెలిపారు.బతుకమ్మ పుస్తకాలు కావలసిన వారు వాసవి సేవాసమితి సభ్యులను సంప్రదించాలన్నారు.ఈ పుస్తక రూపకల్పనకు సహరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.గౌరవ అధ్యక్షులు ఈగ దయాకర్ గుప్తా మాట్లాడుతూ శ్రీవాసవి సేవాసమితి జిల్లా అధ్యక్షులుగా నియమింపబడిన బచ్చు పురుషోత్తంను అభినందించారు.జిల్లా అధ్యక్షులుగా అందరి సభ్యుల సహకారంతో ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరి మన్ననలు పొందాలన్నారు.ప్రతి ఒక్కరి ఇంటిలో బతుకమ్మ పాటల పుస్తకం ఉండాలని మొదటగా ఈ కార్యక్రమం ఎంచుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు మిర్యాల సుధాకర్, గజ్జల రవీందర్, రాచకొండ శ్రీనివాస్, కొండ అనిల్ కుమార్, మహంకాళి ప్రణీత్, సోమ ప్రవీణ్ కుమార్, వీరవెల్లి విజయ్, సోమ సుమన్, ఈగ విజయలక్ష్మి, దేవరశెట్టి ఉమారాణి, చల్లా భారతి, నీలా ఉమారాణి, వీరవెల్లి ఉమ, బజ్జూరు శ్రీనివాస్, గుండా పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీయూ టీపీడీఎంప అధ్యక్షులుగా తీకుళ్ళ శ్రీనివాస్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్య సంఘం నూతన అధ్యక్షులుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్పందన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ తీకుళ్ళ శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ లో బుధవారం జరిగిన సమావేశంలో సంఘ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు చెప్పారు.సంఘ ప్రధాన కార్యదర్శిగా సిహెచ్.సత్యం గౌడ్, కోశాధికారిగా సుదినమోని హనుమంతు యాదవ్, ఉపాధ్యక్షులుగా మెండు వెంకటరెడ్డి, సుభాష్ రెడ్డి,జాయింట్ సెక్రటరీలుగా ఆంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.శంకర్, కమిటీ సభ్యులుగా నాగేందర్ రెడ్డి, సైదారావు, భాస్కరరావు, సుభాష్ రెడ్డిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి తమను ఆదుకోవాలని కోరారు. ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో అందకపోవటం వల్ల విద్యార్థులతో పాటు యాజమాన్యాలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేట్ కళాశాలల యాజమాన్యంతో జరిపిన చర్చలలో పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలకు ఏ సమస్య వచ్చిన అండగా ఉంటామని చెప్పారు.



## గుర్రాయి గూడెం పాఠశాలకు టీవీ అందజేత

**చంద్రుగొండ, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):**
చంద్రుగొండ మండలం గుర్రాయిగూడెం ఎంపీపీ ఎస్ పాఠశాలకు భద్రాచలం లైన్స్ క్లబ్ వారు టీవీని వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమానికి పోకల గూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సూరయ్య హాజరై భద్రాచలం లైన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు వారితో పాటు పాఠశాల హెచ్ఎం బి ప్రవీణ ఉపాధ్యాయులు పి కృష్ణకుమారి,గ్రామస్తులు మాధవి,హరీష్ రమేష్ రెడ్డి, శైలజ,మల్లేశ్వరి, శ్రీను, నాగరాజు, రమేష్,అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసిన పోషన్ బి పడాయి బి శిక్షణా సదస్సు

**పెనుబల్లి, సెప్టెంబర్18 (జనంసాక్షి)**

రాష్ట్ర ఐసిడిఎస్ డైరెక్టర్ ఆదేశాల మేరకు కల్లూరు ప్రాజెక్టు పరిధిలోని పెనుబల్లి మండలం టేకులపల్లి మోడల్ స్కూల్ లో గురువారం అంగన్వాడీ టీచర్లకు పోషణాభి పడాయిబి అంశంపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ ఈ మూడు రోజులు శిక్షణ కార్యక్రమంలో ఈసీసీ, ఏడు నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు నవచేతన కార్యక్రమం ద్వారా ప్రేరణ కలిగించడం జరిగిందన్నారు, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆధార్ శీలా కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూలు, పిల్లల అభివృద్ధి జరిగేలా కేంద్రంలో కార్యక్రమాలను నిర్వహించాలని, పిల్లలను లోప పోషణ్ కు గురవకుండా కాపాడటం, దివ్యాంగుల పిల్లలను స్క్రీనింగ్ ద్వారా త్వరగా గుర్తించి వారిలోని శారీరక, మానసిక లోపాలను త్వరగా గుర్తించి చికిత్స ద్వారా వారిని నార్మల్ లో తీసుకురావడం వంటి విషయాలపై వివరంగా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపినారు, ఈ శిక్షణా కార్యక్రమాన్ని టీచర్లందరూ సద్వినియోగం చేసుకొని గ్రామాల్లోని తల్లులు పిల్లలకు సరియైన రీతిలో సేవలు అందించాలని కోరారు, ఈ శిక్షణ కార్యక్రమంలో ఏసి డిపిఓ రత్నమ్మ, సూపర్వైజర్లు రాజ్యలక్ష్మి, మల్లేశ్వరి,అనురాధ సుజాత, భవాని,ఎల్డిసి పృథ్వి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రూపస్ ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## తహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి రక్తపరీక్షలు..



**మణుగూరు, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):**
మణుగూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బందికి గురువారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా రక్తపరీక్షలు చేసి, ఉద్యోగుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులు పరిశీలించారు. తహసిల్దార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నిశాంత్ వైద్య సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది నిరంతరం ప్రజలతో సన్నిహితంగా ఉంటారు. పని ఒత్తిడి వల్ల తమ ఆరోగ్యం గురించి తెలుసుకోవడానికి ఆసక్తి చూపకపోవచ్చు అలాంటి వారికోసం ఈ మెడికల్ క్యాంపు ఎంతో ఉపయోగపడుతుంది. వారి ఆరోగ్యం బాగుంటేనే సేవలు సమర్థవంతంగా అందించగలరు. అందుకే ముందస్తు జాగ్రత్తగా రక్తపరీక్షలు, షుగర్, బీపీ వంటి సాధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అద్దంకి నరేష్ , సిబ్బంది, డాక్టర్ నిశాంత్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవ"సాయం" రైతుకు అరుదైన గౌరవం

### రైతులు యూరియా పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పద్ధతులు అవలంబించాలి: రైతు గాదె నర్సిరెడ్డి



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి)** ాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- వ్యవసాయాన్ని గుర్తించి జర్నలిస్ట్ లు, ఉపాధ్యాయ బృందంతో పాటు మొరంపల్లి బంజర గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రతిభ పురస్కార అవార్డు తనకు అందించి నట్లు రైతు గాదె నర్సిరెడ్డి తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం అనే పదంలోనే ఉంది 'సాయం 'ఎన్నో ఏళ్లుగా తరతరాల నుంచి రైతు ఎండనక, వాననక, పగలు, రాత్రులు అనే తేడా లేకుండా.. కష్టనష్టాలను ఎదుర్కొనే వాడే రైతని, ఆరుగాలం రైతు కష్టపడి పట్టెడన్నం పెట్టేవాడే రైతని, మన ఐదు వేళ్ళు నోట్లోకి వెళుతున్నాయి అంటే అది రైతు ఘనతేనని అన్న మాట నూటికి నూరు శాతం నిజమేనని ఉన్నారు. రైతు ఎన్నో వడుదుడుకులను ఎదుర్కొని పంట పండిస్తే తీరా పంట చేతికందిన తర్వాత ఏదైనా తుఫాన్ లాంటి విపత్తు ఎదురైతే ఆ రైతు గోస అంతా ఇంతా కాదని, ఇదే అదునుగా భావించి దళారులు రైతులను అడ్డగోలు రేట్లకు పంటని అడుగుతూ రైతు శ్రమను దోపిడీ చేస్తుంటారని ఉన్నారు. గాదే నర్సిరెడ్డి ఇటువంటి ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని నేడు ఒక ఆదర్శ రైతుగా గుర్తింపు పొంది అనేక సేవా కార్యక్రమాలలో పాలు పంచుకుంటూ తనకంటూ ఒక గుర్తింపును సాధించుకున్నారు. ఎంతో మంది వ్యవసాయాన్ని దండగ అన్నప్పటికీ రైతు పండించకపోతే దేశంలో ఆకలి కేకలు తప్పవు అంటున్నారు. కొత్త తరహాలో ఐదు ఎకరాల పామాయిల్ సాగు చేస్తూ, ఆర్గానిక్ పద్ధతిలో వరి సాగు చేస్తూ, ఐదు ఎకరాల్లో మామిడితో పాటు కొర్రమీనుల సాగు చేయడం విశేషం. పల్లెలు ప్రగతికి మెట్లు అన్నట్టు పల్లెల నుండే పట్టణాలకు పంటలు తరలి వెళుతున్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి కార్యదర్శి వారి సిబ్బంది, పలువురు విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందు సేవించి వృద్ధుడు మృతి

**టేకులపల్లి, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):**
అనారోగ్యంతో బాధపడుతూ, భార్య చనిపోయిన మనోవేదనతో మానసికంగా బాధపడుతున్న ఓ వృద్ధుడు బుధవారం రాత్రి పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిన సంఘటన టేకులపల్లి మండలంలో చోటుచేసుకుంది టేకులపల్లి ఎస్ఐ కథనం ప్రకారం... మండలంలోని 9వ మైలు తండా కి చెందిన మాలోత్ భిక్య(75 ) భార్య గత ఐదు సంవత్సరాల క్రితం మృతి చెందడంతో ఆనాడు నుండి మనోవేదనతో మానసికంగా బాధపడుతూ వస్తున్నాడు. దీనికి తోడు వృద్ధాప్యంతో అనారోగ్యానికి గురై గత కొంతకాలం నుండి బాధపడుతున్నాడు. దీంతో మానసికంగా కృంగిపోయిన దీక్ష పురుగు మందు సేవించాడు. కుటుంబ సభ్యులు గమనించి వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు. మృతుని కుమారుడు బాలాజీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బీబీనగర్ పెప్సికో గ్లోబల్ ఇండియా బృందాల పర్యటన

గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి కొంత సేపు పలు విషయాలపై చర్చించి పలు విషయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెప్సికో గ్లోబల్ సీఈవో రామన్ లగుర్త, పెప్సికో ఇండియన్ సిఈవో జాగృత్ కోటేచా పలువురు ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోఅన్నీరుద్ దక్షిణ అధిపతి తిరుపతి,తెలంగాణ ఏఎస్ఎం. మధు ఏరియా ఇంచార్జులు సీలివెరీ రాజు, అబ్దుల్ రెహమాన్, రాజు, వహీద్ తరితరులు పాల్గొనారు.

## జిల్లాలో యూరియా కొరతను నివారించకపోతే కలెక్టరేట్ ను ముట్టడిస్తాం

### ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు

**టేకులపల్లి, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):**
జిల్లాలో రైతాంగం యూరియా కొరతతో అనేక అవస్థలు పడుతున్నారని, యూరియా కొరత నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడంలో వైఫల్యం చెందిందని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు అన్నారు. గురువారం టేకులపల్లి లో ఏఐకేఎంఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు ఎట్టి నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న, పత్తి, వరి తదితర పంటలు వేసిన రైతాంగం వాటికి తగు యూరియా సరిపోక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులకు సరిపడా యూరియా అందించకపోగా వారిని రోజుల తరబడి తిప్పు కుంటున్నారని, దీనితో వారు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రతి రైతుకు కనీసం నాలుగు కట్టల యూరియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్షా,భూక్య నర్సింగ్, మాజీ సర్పంచ్ భూక్యా కీర్య, కోడం రవి, మల్లెల పొట్టయ్య, పూణెం సమ్మయ్య, భూక్య రమేష్,పూసం రుక్కమ్మ,గుగులోతు రామచంద్, ఈసం సూరయ్య,కోరం జగపతి తదితరులు పాల్గొన్నారు.







## పేద విద్యార్థులకు 5వ తరగతి గురుకుల మెటీరియల్ పంపిణీ

**తిరుమలగిరి (సాగర్) సెప్టెంబర్ 18 (జనంసాక్షి):**
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు పల్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5వ తరగతి గురుకుల ప్రవేశపరీక్ష మెటీరియల్ ను ఫౌండేషన్ చైర్మన్ పల్ రెడ్డి నరసింహారెడ్డి విద్యార్థులకు అందజేశారు .గురువారం మండలంలోని తిరుమలగిరి, కొంపెల్లి ,చిలకాపురం ,రాజవరం గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆయన ఈ మెటీరియల్ ను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ,భవిష్యత్తులో విద్యార్థులకు ఎటువంటి అవసరాలు వచ్చిన, వారి అవసరాలకు తగ్గట్టుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాధవి ,వెంకటేశ్వర రెడ్డి, రమణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.